మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
గురువారం - 21 - ఆగస్టు - 2025 : పేజీలు 8

# రైతులకు నష్టం కలగకుండా రైల్వే ట్రాక్ నిర్మించండి



## కేంద్ర రైల్వే మంత్రిని కోరిన ఎంపి అంబిక

**అనంతపురం ఆగస్టు 20 మనం న్యూస్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గ పరిధిలో దోనముక్కల, తిమ్మాపురం, కొనకొండ్ల, జి. కొట్టాల గ్రామాల రైతుల పంట పొలాలు మీదుగా ఇప్పటి ప్రతిపాదిత రైల్వే ట్రాక్ నిర్మాణం వలన రైతుల జీవన ఉపాధి అయిన పంట పొలాలను కోల్పోవలసి వస్తోందని, రైతులు నష్టపోకుండాఉండేలాప్రత్యామ్నాయఏర్పాట్లను పరి శీలించాలని,ఈరైతులు ఇప్పటికే జాతీయ రహదారి నిర్మాణంలో

మిగతా 2లో

# అక్రమాల్లో ఆరితేరిన రమణ రావు

రమణ రావు పెద్ద మొత్తంలో సంపాదిస్తున్నాడని బంధు గణం ఊరురా చెబుతున్న గొప్పలతో మురిసిపోయేవాడు అని అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ రమణ రావు సన్నిహితులు అంటున్న మాటలు.. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు ఏమనుకుంటే నాకేంటి అని, పైసలు ఇస్తేనే పని చేస్తానని విధినిర్వహణలో కంకణం కట్టుకున్నాడనే ఆరోపణలు కూడా సబ్ రిజిస్టర్ రమణారావుపై ఉన్నాయి. పైసలు ఇవ్వనిదే పని చేసేవాడు కాదు అనే విమర్శలు కూడా ఉన్నాయి. డబ్బు సంపాదన యావతో అవకాశం ఉన్న అన్ని అడ్డదారులను తనకు అనుకూలంగా మలుచుకున్నాడనే ప్రచారం కూడా ఉంది. డబల్ రిజిస్ట్రేషన్లు మొదలుకొని చనిపోయిన వ్యక్తుల ఆస్తులను బతికున్న వ్యక్తుల లాగా రిజిస్ట్రేషన్ చేయుడం.. బతికున్న వారిని చంపేసి వారసులు చేత తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయుడం రమణ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్%.ని% కార్యాలయం వద్ద ఇటీవల జరుగుతున్న పెద్ద ప్రచారం.. తాజా పరిణామాలతో అర్బన్ సబ్ రిజిస్టర్ రమణ రావు అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. సబ్ రిజిస్టర్ రమణ రావు అక్రమాలను పూర్తి వివరాలతో మరొక కథనంలో పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం. అదేవిధంగా జిల్లాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు సంప్రదిస్తారుల అక్రమాలను పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తాం.



- డబుల్ రిజిస్ట్రేషన్ చేసి దొరికిపోయిన అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ రమణ రావు
- విధినిర్వహణలో అంతులేని అక్రమాలు
- కింది స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు డబ్బులతో వ్యవహారం నడిపించడంలో దిట్ట

**అనంతపురం ఆగస్టు 20 మనం న్యూస్ :** అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ రమణ రావు అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఆయన చేసిన డబల్ రిజిస్ట్రేషన్ ఎంతోమంది మెడకు చుట్టుకుంటుంది. సబ్ రిజిస్టర్ రమణ రావు కార్యాలయంలోని ఉద్యోగం నుంచి నడిపిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. డబల్ రిజిస్ట్రేషన్ లో రాజకీయ ఒత్తిడి ఉందనేది ఒకరి ఒకవైపు జరుగుతున్న ప్రచారం అయితే, పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. డబ్బు సంపాదన యావతో సబ్ రిజిస్టర్ రమణారావు అవకాశం ఉన్న అన్ని అడ్డదారులను తనకు అనుకూలంగా మలుచుకున్నాడని విమర్శలు కూడా ఉన్నాయి. రమణ రావు కారణంగా కార్యాలయంలో బిక్కుబిక్కుమంటూ భయంతో విధులు నిర్వహించాల్సిన దుస్థితి నెలకొందని కార్యాలయ సిబ్బంది కూడా ఆవేదన చెందుతున్నారు. బంధు గణంలో క్రేజ్ కోసం రమణ రావు పెద్ద ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. అన్ని కరెక్ట్ ఉన్న ఆయనకుడబ్బులు ఇవ్వాల్సిందేనని పలువురు వాపోతున్నారు. బతికున్న వ్యక్తులను చనిపోయినట్లుగా

మిగతా 2లో

# అవసరమైన మేరకే పంటలకు ఎరువులను వాడాలి

➲ ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలి

➲ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం,కలెక్టరేట్ ఆగస్టు20మనంన్యూస్ :** అవసరమైన మేరకే పంటలకు ఎరువులను ఉపయోగించాలని, అధికంగా వాడరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, అక్కడ ఈపాస్ మిషన్ పనితీరుని, ఎరువుల పంపిణీ ఎలా జరుగుతోందని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎరువులను పరిశీలించి ఏ రకమైన ఎరువులు ఇక్కడ అందుబాటులో ఉంచారు, తదితర వివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యూరియా ఎక్కువ ఎందుకు తీసుకుంటున్నారు, ఏఏ పంటలను సాగు చేశారు అని అడిగారు. రైతులు మాట్లాడుతూ డీసీఎంఎస్ లో తక్కువ ధరకి సబ్సిడీతో ఎరువులను అందిస్తున్నారని, బయట ఎక్కువ ధర తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని, తగినంత మేరకే ఎరువులను పంటలకు వేయాలన్నారు. అవసరమైనంత మేరకే రైతులు ఎరువులను తీసుకెళ్లాలన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగుని అలవాటు చేసుకోవాలని

మిగతా 2లో



# ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం



- కందుకూరు ఎంఐజీ లేఔట్‌లో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత
- కార్యక్రమంలో పాల్గొన్న అహుడా ఛైర్మన్ టీ.సీ.వరుణ్
- 40కోట్లతో పనులు.. ప్లాట్లు కొన్న వారికి అన్ని సౌకర్యాలు ఉంటాయన్న సునీత
- పండమేరు వాగుకు కొత్త హంగులు

**అనంతపురం, ఆగస్టు 20 మనంన్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కందుకూరు వద్ద రాప్తాడు జాతీయ రహదారికి సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్‌టౌన్ షిప్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చూస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం కందుకూరు - రాప్తాడు జాతీయ రహదారికి మధ్యలో

మిగతా 2లో



# పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

## జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం ఆగస్టు 20 మనం న్యూస్ ప్రతినిధి :** ఇటీవల ఎంపికైన స్టైపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్లకు త్వరలో శిక్షణ ప్రారంభం కానున్న నేపథ్యంలో శిక్షణార్థులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లాపోలీస్‌శిక్షణా కేంద్రాన్ని (డి.టి.సి) బుధవారం జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంద ర్శించారు. అనంతరం డి.టి.సి, పరిసర ప్రాంతాలు, మౌలిక వసతులు, బ్యారక్‌లు, కిచెన్, జిమ్, తరగతి గదులు, పరేడ్ గ్రౌండ్‌ను

మిగతా 2లో

# రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దు

**పుట్టపర్తి, ఆగస్టు,20 మనం న్యూస్ :** జిల్లాలో రైతులు యూరియా కొరకు ఆందోళన చందవద్దని, రైతులకు అవసరమైన యూరియాను సరఫరా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అన్నారు.బుధవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూరియా వ్యవసాయేతర అవసరాలకు వాడకుండా తీసుకోవలసిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



మిగతా 2లో

## పోలీస్ కానిస్టేబుళ్ల శిక్షణకు సన్నాహాలు

పోలీస్ అధికారులతో కలసి పరిశీలించి, శిక్షణ నిమిత్తం అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, డిటీసీలో చేపట్టవలసిన మరమ్మత్తు పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు అందించారు. అనంతరం, శిక్షణార్థులకు శారీరక శిక్షణ, పరేడ్ ప్రాక్టీస్, ఇతర శిక్షణ కార్యక్రమాలకు ఉపయోగపడే గ్రౌండ్ ను పరిశీలించారు. రన్నింగ్ ట్రాక్, డ్రిల్ ఏరియా వంటి అంశాలనుకూడాపరిగణనలోకితీసుకోవాలని సూచించారు. శిక్షణ కేంద్రంలో అదనపుసదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మౌలిక వసతుల ఏర్పాటుకి ప్రత్యేకశ్రద్ధఅవసరమని,పరిసరాలనుఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ వెంట డి.టి.సి డి.ఎస్.పి డి.టి.సి సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ మధు, ఉన్నారు.

## రైతులు యూరియా కొరకు ఆందోళన చెందవద్దు

మాట్లాడుతూ జిల్లాలో రైతులు సాగు చేసుకునే పంటలకు అవసరమైన యూరియా లభ్యత గురించి సమీక్షిస్తూ జిల్లాలో ఈరోజు వరకు 4700 టన్నుల యూరియా ఉందని అందువలన రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేయడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. యూరియాను వ్యవసాయ సంబంధిత అవసరాలకు కాకుండా ఇతర పారిశ్రామిక అవసరాలకు మళ్లించినా, ఎరువుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా కఠిన, చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో శాఖ జెడి సుబ్బారావు, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నాగరాజు, జిల్లా పౌరసరఫరాల అధికారి వంశీ కృష్ణారెడ్డి, ట్రాన్స్పోర్ట్ శాఖ అధికారి ఉదయ్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి, మహేష్, లేబర్ శాఖ కమిషనర్ సూర్యనారాయణ, డి ఎ హెచ్ ఓ డాక్టర్ ఎన్ శుభదాసు, తదితర అధికారులు పాల్గొన్నారు.

## అక్రమాల్లో ఆరితేరిన రమణ రావు

చిత్రీకరించి వారసుల చేత ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసిన ఘనత కూడా సబ్ రిజిస్టర్ రమణారావుకు ఉందని తెలిసింది. శాఖలో విచారణ, కానీ చర్యలు గాని లేకుండా సబ్ రిజిస్టర్ రమణారావు కిందిస్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి చక్క పెట్టుకుంటారని ఆరోపణలు ఉన్నాయి. తాజాగా జరిగిన డబ్బులు రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ శాఖకు తీవ్ర మచ్చను తెచ్చిపెట్టింది. జిల్లాలో అక్రమాలకు పాల్పడుతున్న సబ్ రిజిస్టర్లు మరియు అనంతపురం అర్బన్ సబ్ రిజిస్టర్ రమణ రావు అక్రమాలను మరొక కథనంలో పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తాం.

## రైతులకు నష్టం కలగకుండా రైల్వే ట్రాక్ నిర్మించండి

భూములు కోల్పోయారని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని కేంద్ర రైల్వే మరియు జల శక్తి శాఖ సహాయ మంత్రి వీరన్న సోమన్నను అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ బుధవారం న్యూఢిల్లీలోని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశాడు. అలాగే నర్సాపురం – ధర్మవరం ఎక్స్‌ప్రెస్ (17247/17248) రైలు ను పొడిగించాలనిప్రస్తుతానికి ఈ రైలు ధర్మవరం వరకు మాత్రమే నడుస్తుందని దీనిని గుంతకల్లు వరకు పొడిగిస్తే అనంతపురం, గుంతకల్లు ప్రజలకు తిరుపతి, నెల్లూరు, ఒంగోలు ప్రాంతాలకు సులభ కనెక్టివిటీ కలుగు తుందని,ఈ పొడిగింపు వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రయాణికులు లాభపడటమే కాకుండా, ప్రాంతీయ వాణిజ్యం, పర్యాటకం, ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ఎంపి మంత్రికి వివరించాడు. ధర్మవరం – గుంతకల్లు మధ్య ఇప్పటికే డబుల్ లైన్ ఎలక్ట్రిఫైడ్ ట్రాక్ ఉండటంతో సాంకేతికంగా కూడా ఇది సాధ్యమేనని తెలియజేశాడు.మరియు హైదరాబాద్(కాచిగూడ) నుండి బెంగళూరు (యశ్వంతపూర్) వెళ్లే 20703/20704 వందే భరత్ రైలుకి హిందూపురం రైల్వే స్టేషన్ నందు హాల్టు కల్పించినందుకు మంత్రి సోమన్నకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.అనంతపురం ప్రజల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామనికేంద్రమంత్రిఎంపీకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నేత కె.సి హరి, సర్పంచ్ శ్రీరాములు, ఓబులేసు లు పాల్గొన్నారు.



## అవసరమైన మేరకే పంటలకు ఎరువులను వాడాలి

రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయం కింద వ్యవసాయం చేస్తే ఎరువుల అవసరం ఉండదని తెలిపారు. ఈ సీజన్లో ప్రకృతి వ్యవసాయం సాగుపై దృష్టి పెట్టాలని, ప్రకృతి వ్యవసాయం సాగుని పలు దఫాలుగా మరింత ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ లో ఎంతమంది రైతుల యూరియా కావాలని అడిగారు, ఏ రకమైన ఎరువులను అందిస్తున్నారు, తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులకు సబ్సిడీ ఎరువులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ వసంతబాబు, అగ్రికల్చర్ జెడి ఉమామహేశ్వరమ్మ, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, ఎడిఏ యల్లప్ప, డీసీఎంఎస్ సేల్స్ అధికారి విజయ్, ఏఓ శ్రావణ్ కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్దావరం పై మెరుపు దాడులు...

**సింగనమల ఆగస్టు 20 మనంన్యూస్** : శింగనమల మండలం తరిమెల గ్రామ సమీపంలోని దేవరకొండ పరిసర ప్రాంతంలో పేకాట శిబిరంపై శింగనమల పోలీలులుమెరుపుదాడులుచేసి5మందిపేకాట రాయళ్ళను అరెస్టు చేసినట్లుశింగనమలసీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅనంతపురంజిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శింగనమల ఎస్సై విజయ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో పేకాట స్థావరం పై దాడులు నిర్వహించి 5మంది పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేయడంతో పాటువారివద్దనుంచి35వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

## బలవంత భూ సేకరణ కార్యక్రమం ఆపండి

అక్రమ అరెస్టులను ఖండించండి – ఏపీ రైతు సంఘం నేతలు

**ధర్మవరం ఆగష్టు 20 మనంన్యూస్ :** నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో ఇండోసేల్ కార్పొరేటు కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని ఆపాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్.హెచ్.భాషలు అన్నారు. బుధవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా కరేడు గ్రామంలో ఇండోసోల్ కార్పొరేట్ కంపెనీ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంత భూసేకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కరేడు గ్రామ రైతులు ప్రజలకు సంఘీభావంగా సిపిఎం, ఏపీ రైతు సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అదే విధంగా రైతుల సమ్మతి లేకుండా కార్పొరేట్ కంపెనీల కోసం రాష్ట్ర ప్రభుత్వం బలవంతంగా భూసేకరణ చేపట్టడం అన్యాయమన్నారు. శ్రీ సత్య సాయి జిల్లాలో సోలార్ ఏపీఐఐసీ కోసం సుమారు 60వేల ఎకరాలతో పాటు ఎన్.పి. కుంట, హిందూపురం, మడకశిర, రొద్దం, తదితర ప్రాంతాలలో బలవంతపు భూసేకరణ చేస్తున్నారన్నారు.దీనిని వెంటనే ఆపాలన్నారు. ఆపకపోతే ఏపీ రైతు సంఘం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను కలుపు కొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.వి. రమణ టి. అయుబ్ ఖాన్, వి.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా ప్రపంచ దోమల దినోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు,విద్యార్థినిలు

**తనకళ్ళు,ఆగస్టు 20 (మనంన్యూస్):** డాక్టర్లు లోకేశ్వర్ రెడ్డి, ధర్మరాజు ఆదేశాల మేరకు ప్రపంచ దోమల దినోత్సవాన్ని మండలంలోని కొక్కంటి గ్రామపంచాయతీలో కొక్కంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం కొక్కంటి సచివాలయం నందు మరియు తనకల్లు కేజీబీవీ పాఠశాల నందు ప్రపంచ దోమల దినోత్సవము కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి మాట్లాడుతూ:- సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటిష్ ఆర్మీ వైద్యాధికారి ప్లాస్మోడియం పరాన్న జీవి కలిగిన ఆడ అనాఫిలస్ దోమ కుట్టడం ద్వారా మనుషులకు మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని 1897 ఆగస్టు 20వ తారీఖున కనుగొనడం జరిగినది .అప్పటినుండి ప్రపంచ దోమల దినోత్సవం ప్రతి ఏటా ఆగస్టు 20వ తారీకు జరుపుకుంటూ వస్తున్నారు. దోమలు కుట్టడం ద్వారా మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా ,మెదడువాపు వ్యాధి, బోధకాలు ,జికా వైరస్, కాలహ జార్, ఎల్లో ఫీవర్ మరియు వెస్టినైల్స్ అనేటువంటి వ్యాధులు సంక్రమిస్తాయని ప్రజలకు విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు తెలియజేయడం జరిగింది. దోమల జీవిత చక్రాన్ని విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే దోమలు కుట్టకుండా వేపాకు పొగ వేసుకోవడం ,కిటికీలకు తలుపులకు మెస్స్ లు కొట్టుకోవడం , ఆల్ అవుట్, గుడ్ నైట్ కాయాల్స్ వాడడం వలన దోమలు కుట్టకుండా నివారించవచ్చు అని తెలియజేయడం జరిగింది. దోమలు వృద్ధి చెందకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని, పరిసర ప్రాంతాలను నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఇంటి పరిసర



ప్రాంతాలలో కొబ్బరి చిప్పలు, టైర్లు ,కుండలు, కూలర్లు పగిలిపోయిన కుండలు, బిందెలు, రోళ్ళు వీటిలో నీళ్లు నిలువ లేకుండా చూసుకోవాలని తెలియజేయడం జరిగింది. వర్షాకాలంలో నీరు ఎక్కువగా నిల్వ ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయని వాటి ద్వారా వ్యాధులు పెరుగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్లు సూర్యనారాయణ రెడ్డి, శాంతమ్మ ,హెల్త్ అసిస్టెంట్లు జి . ముసల్ రెడ్డి , దేసే నాయక్, ఏఎన్ఎంలు ఈశ్వరమ్మ ,హసీనా ఎం ఎల్ హెచ్ పి ధనలక్ష్మి స్కూల్ హెడ్మాస్టర్ , ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు ,ప్రజలు మరియు ఆశా కార్యకర్తలు సుబ్బమ్మ, ఆదిలక్ష్మి ,శంకరమ్మ, రామకృష్ణమ్మ, మంజుల,పాల్గొనడం జరిగింది.

## ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉండేలా చేస్తాం

ఏర్పటైన ఎంఐజీ లేఔట్ లో మౌలిక వసతుల నిర్మాణాలకు బుధవారం ఆమె అహుడా ఛైర్మన్ టీసీ వరుణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఆహుడా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 40కోట్ల రూపాయల అంచనాతో ఇక్కడ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అహుడా, పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇక్కడ మొత్తం 80ఎకరాలతో ఏర్పాటు చేసిన ఎంఐజీ లేఔట్ లో 3, 4, 5సెంట్లతో సుమారు 9వందల వరకు ప్లాట్లు ఏర్పాటు చేశారు. గతంలోనే 8వందలకు పైగా ప్లాట్లు ఆన్ లైన్ లో ఒక సెంట్ 2 నుంచి 3 లక్షల వరకు విక్రయాలు జరిగాయి. ఇంకా కొన్ని కమర్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. 80 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ప్రతి ప్లాట్ కు విద్యుత్ సౌకర్యం, తాగునీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు నిర్మాణం చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్న ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్ షిప్ రాష్ట్రంలోనే ఒక మోడల్ గా ఉండేలా తీర్చిదిద్దుతామన్నారు. ఇక్కడ ప్లాట్లు కొన్న ప్రతి ఒక్కరికీ అద్భుతమైన సౌకర్యాలు ఉంటాయన్నారు. మధ్య తరగతి వర్గాలకు అధునాతన సౌకర్యాలతో కూడిన ఇళ్ళు నిర్మించుకోవడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఇక్కడ అన్ని ప్రభుత్వ అనుమతులతో నిర్మాణాలు ఉంటాయన్నారు. భవిష్యత్ లో వీటికి మంచి ధరలు కూడా ఉంటాయన్నారు. అంతే కాకుండా చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో స్థలాలకు మంచి ధరలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అహుడా ఆధ్వర్యంలో నిర్మాణాలు వేగంగా సాగుతాయని టీసీ వరుణ్ అన్నారు.

పండమేరు వాగుకు కొత్త హంగులు : రాప్తాడు మండలం పండమేరు వాగుకు కొత్త హంగులు తెచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఇందులో వాగుకు ఇరువైపులా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆహుడా ఛైర్మెన్ టి.సి.వరుణ్ తో ఎమ్మెల్యే పరిటాల సునీత చర్చించారు. ముందుగా వాగు ప్రాంతాన్ని పరిశీలించి.. అక్కడ ఎలాంటి కార్యక్రమాలు చేయవచ్చున్న దానిపై చర్చించారు. పండమేరు వాగుపై ముందుగా బ్రిడ్జి నిర్మాణంతో పాటు కట్ట నిర్మాణం, పార్కు, అందులో పిల్లల కోసం ప్రత్యేక పరికరాలు, బోటింగ్, ఫెన్సింగ్, అలంకార మొక్కలు, ఫ్లోరింగ్, గ్రాస్, డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, బోర్ మరియు మోటార్ పంపు సెట్, వాటర్ ఫౌంటెన్, విద్యుత్, మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ వంటి ప్రతిపాదనల గురించి మాట్లాడారు. పండమేరు నది మీద రోడ్డుకు, చెక్ డ్యాం నిర్మాణానికి 2018-19 మధ్య కాలంలో రూ.4.79 కోట్లు మంజూరైన విషయాన్ని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. పండమీరు వంక మీదుగా రాప్తాడు నుంచి అనంతపురం నగరానికి వయా చిన్మయనగర్ మీదుగా వెళ్లేందుకు లో లెవల్ కాజ్ వే బ్రిడ్జి కొరకు రూ.1.80 కోట్లు, పండమేరు వెంకటరమణ స్వామి దేవాలయం దగ్గర టూరిజం పార్క్ కొరకు రూ.1.40 కోట్లు అవసరం ఉంటుందన్నారు. అహుడా పరిధిలో ఉన్న నేపథ్యంలో అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని ఎమ్మెల్యే సునీత కోరారు. ఇది పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే.. రాప్తాడు చుట్టుప్రక్కల ప్రాంతాల వారికి, అనంతపురం నగర ప్రజలకు, జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక పిక్నిక్ స్పాట్‌గా మారుతుందన్నారు.

# పామిడి ప్రభుత్వ ఖాజీగా పజులుల్ రెహమాన్ నియామకం



**పామిడి ఆగస్టు 20 మనం న్యూస్ :** పామిడి మండలం ప్రభుత్వ ఖాజీగా పామిడి పట్టణానికి చెందిన ఆల్ హజ్ పజుల్ రెహమాన్ ను ప్రభుత్వ నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పామిడి మండలంలో ముస్లింలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ మంచివాడిగా గుర్తింపు తెచ్చుకున్న పజులుల్ రెహమాన్ కు ఖాజీ గా ఇవ్వడం మాకు ఎంతో ఆనందంగా ఉందని పామిడి మండలం ముస్లిం సోదరులు సంతోషం వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాలుగా పామిడి పట్టణంలో ముస్లిం ఆడపిల్లలకు ఉచితంగా చదువులు చెప్పిస్తూ మదరసాను నడుపుతున్నాడు. ఇదేకాక ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి ముస్లింలకు తలలో నాలుకలాగా సూచనలు సలహాలు, ఇస్తూ ముస్లింల ఐక్యతకు కృషి చేస్తున్నాడు. దీనిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కాజీగా బాధ్యతలు ఇచ్చి ఆయనను గౌరవించింది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నుండి ప్రభుత్వ ఉత్తర్వు కాపీని అందుకున్నాడు. ఈ సందర్భంగా రెహమాన్మాట్లాడుతూ నాకు ఈ అవకాశాన్నిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు ముఖ్యంగా మా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు మా మండల ఇన్చార్జి ఈశ్వర్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపాడు. నాకు ఇచ్చిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముస్లిం సోదరులకు మరింత సేవ చేస్తానని నాకు అవకాశం ఇచ్చిన పెద్దలకు ఎక్కడా చెడ్డ పేరు రాకుండా కాపాడుకుంటానని తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సెక్రెటరీ కె. మహమ్మద్ రఫీ, 11వ వార్డు ఇన్చార్జి పటాన్ కలందర్ ఖాన్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.



# అనుంపల్లిలో బడికివెళ్లాలంటే విద్యార్థులకు చుక్కలే...



**శెట్టూరు ఆగస్టు 20 మనంన్యూస్ :** చిన్నపాటి వర్షం వచ్చిన ఈ రోడ్డులో నెలలు తరబడి బురదనీరు నిల్వ ఉండటం వల్ల విద్యా ర్థులురోజు బడికి ఆరోడ్డుగుండావెళ్లాలంటే బురద లో అడుగు వేయాల్సిందే నన్న దుస్థితి ఆ గ్రామావిద్యార్థులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి విద్యార్థిమోకాలు మునిగే లోతుగా బురదనీరు నిల్వచేరి విద్యార్థులు అలానే తరగతి గదుల్లోనికివెళ్లి కూర్చోవలసిందే లేదంటే ఆరోజు విద్యార్థి హాజరు కానట్టేలెక్కపొరపాటున కాలు జారితే మాత్రం పుస్తకాలు కూడా బురదమయం అని విద్యార్థులకు తెలిసినా కూడా తప్పని పరిస్థితుల్లో బడికి వెళ్లాల్సిన దుస్థితి ఆ గ్రామంలోని విద్యార్థులకు పట్టింది.. అదేదో గ్రామం కాదండోయ్ మన మండల పరిధిలోనే ఓకుగ్రామం అదే అనుంపల్లి ఈగ్రామంలో బస్టాండుకు కూతవేటు దూరంలోనే ఓ ప్రభుత్వ పాఠశాల ఉన్నది అందులోఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు విద్యార్థులు చదువుకోంటు న్నారు. వర్షాకాలం వచ్చిన ప్రతిసారి ఇదే తంతుగా ఉండటంతో అడుగడుగునా గుంతలు ఉండటంతో ఆ వర్షపునీరు బురదగామారి అందులో దోమలు విస్తరించి విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం వాటిల్లుతుందని కనీసం ఆ చిన్నపాటి గుంతలకు మట్టిని వేసి తాత్కాలిక పరిస్కారం చూపగలరని విద్యార్థులు వారి తల్లిదండ్రులు



- **వానొస్తే విద్యార్థులకు కన్నీళ్లే**
- **భుజంపై పుస్తకాల బ్యాగు అడుగు జారితే బురదమయం**
- **వర్షాకాల వచ్చిందంటే బడిపిల్లల అవస్థలు వర్ణనాతీతం**
- **బడిచేరాలంటే బురద తొక్కాల్సిందే**
- **నరకయాతనలో విద్యార్థుల పరిస్థితి**
- **రోడ్డుఇలాఉంటే బడికి ఎలా వెల్లలంటూ విద్యార్థుల ఆవేదన**
- **ఎవరు కరుణిస్తారన్నది విద్యార్థులకు ప్రశ్నర్థకం**

ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఇలా ఉండగా మండల పరిధిలోని పలుగ్రామాలలో ఉన్న పాఠశాలలు ముందు నీరు నిలువ ఉండటం తరగతి గదులలో నీరు ఉండటం లాంటి సంఘటనలు మరెన్నో సమస్యలు తలెత్తున్నాయి కావున ఆయా సచివాలయాలలో ఉన్న అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేసి శాశ్వత పరిష్కారమా లేదా తాత్కాలిక పరిష్కరమా అని విద్యార్థులు గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు. కావున తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు..

# విజయవాడలో జరిగే సంచార అర్ధ సంచార విముక్త దినోత్సవంకు తరలిరాండి

**తనకల్లు, ఆగస్టు 20,(మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ తనకల్లు మండల అధ్యక్షులు బాబు రెడ్డి అధ్యక్షతన బుధవారం స్థానిక ప్రజా ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి మాట్లాడుతూ:-ఈ నెల 30 తేదీన విజయవాడ వెన్యూ ఫంక్షన్ హల్ వద్ద సంచారసమాజాన్ని స్ఫూర్తిప్రధాతలుగా తెలుపుతూ "స్ఫూర్తి" కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపుతో రాష్ట్రంలో సంచార కులాల పెద్దలను బిజెపి ఆహ్వానిస్తుంది జాతీయ నాయకులు కేంద్ర మంత్రులు అతిథులుగా పాల్గొనే ఈ కార్యక్రమం ద్వారా సంచార కులాల వృత్తులు కలలు ప్రదర్శించడం శోభయాత్ర నిర్వహించడమే కాకుండా కళాకారులకు ఉద్యమ నాయకులకు అవార్డు గ్రహీతలకు కళాకారులకు సత్కారాలు వుంటాయని రాష్ట్రంలో ఉన్నటువంటి సంఘాలు కుల సంఘాల నాయకులు కుల పెద్దల ఆశీస్సులు వారి సహకారంతో భారతీయ జనతా పార్టీ ఎంతో



ప్రతిష్టాత్మకంగా"స్ఫూర్తి"కార్యక్రమాన్ని నిర్వహిస్తుం దని సంచార సమాజం సమస్యలు దీర్ఘకాళిక అంశాలపై కూడా రూట్ మ్యాప్ ప్రకటించుకుం టామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంచార సమాజంలో వివిధ సంచార సంఘాలు మేధావులు నాయకులు కుల పెద్దలు యువత మహిళలు అందరు "స్ఫూర్తి " కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ ఆహ్వాన కరపత్రిక విడుదల చేశారు. జిల్లాలో సంచార కులాలను కలసి అందరిని ఆహ్వానిస్తామని సంచార సమాజం ఆత్మగౌరవం చరిత్ర త్యాగం పోరాటపటిమ ఎదుర్కొంటున్న సమస్యలు డిమాండ్లు మిగతా సమాజానికి ప్రభుత్వాలకు మరియు అధికారులకు తెలిసే విధంగా ఒక పెద్ద పండుగలా "విముక్త జాతుల దినోత్సవాన్ని" జరుపుకునేలా స్ఫూర్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సురేంద్ర, మైనారిటి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బావా ఫకృద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సోము, యువ మోర్చ మండల అధ్యక్షులు భార్గవ్ ,మాజీ మండల అధ్యక్షులు రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# మడకశిరలో ప్రజా ఆరోగ్యం కోసమే ప్లాస్టిక్ నిషేధం

**- నిషేధం ఉల్లంగిస్తే రూ 5వేలు దండన తప్పదు**

**- కమీషనర్ పగడాల జగన్నాథ్**



**మడకశిర,ఆగస్టు 20,మనంన్యూస్:** ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకుని మడకశిర పట్టణంతో పాటు నగర పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేదించినట్లు కమిషనర్ పగడాల జగన్నాథ్ తెలిపారు. బుధవారం అయనతో పాటు,కార్యాలయం అధికారులు,సిబ్బందితో కలసి ప్లాస్టిక్ నిషేధం పట్ల మడకశిర పట్టణంలో కూరగాయల మార్కెట్, బేకరీలు కిరాణా షాపులు,మెడికల్ షాపులు,జవులి అంగళ్ళు తదితర వ్యాపార వర్గాలవారికిఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ నగరపంచాయతీ పరిధి నందు ప్లాస్టిక్ నిషేధమును కచ్చితంగా పాటించాలని, తద్వారా ప్రజరోగ్యం పరిరక్షణకు తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు పాటుపడాలని కమీషనర్ కోరారు. పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలు ను అయన పరిశీలించారు. పలు దుకాణములు, బేకరీలు,పూల దుకాణములు, కిరాణ,కూరగాయలు, హెూటళ్లు నందు అయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ప్లాస్టిక్నిషేధంఅమలు చేయనివారికి రూ 5వేలు దండన విధించడం తప్పదని కమిషనర్ పగడాల జగన్నాథ్ హెచ్చరించారు. విధించారు ఈ కార్యక్రమంలో సచివాలయ శానిటరీ సెక్రటరీ లు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గంతి లింగన్న ప్రమాణ స్వీకారం



**ఆత్మకూరు ఆగస్టు 20 మనంన్యూస్ :** మండల పరిధిలోని ముట్టాల గ్రామంలో బుధవారం ముట్టాల సొసైటీ చైర్మన్గా ఎన్నికైన గంతి లింగన్న ప్రమాణస్వీకారంచేశారుఈసందర్భంగా టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు మైనార్టీ నాయకులు బాబా పూల ఓబుళపతి రాందాసు హక్కులన్నా తదితర నాయకులు గంతి లింగన్నకు శుభాకాంక్షలు తెలుపుతూ శాలవాళ కప్పి సన్మానం చేశారు తెలుగుదేశం పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని చైర్మన్ తెలిపారు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పరిటాల శ్రీరామ్ బాబు బాలాజీ లకు ధన్యవాదాలు తెలిపారు

# సభను జయప్రదం చేయండి

**ఓడి చెరువు, ఆగస్టు 20, మనంన్యూస్ :** సంచార అర్ధ సంచార విముక్త జాతుల విముక్తి దినోత్సవం జయప్రదం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఓ డి చెరువు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో బిజెపి నాయకులు పలువురు మాట్లాడుతూ ఈ నెల 30న విజయవాడలోని వెన్యూ ఫంక్షన్ హాల్ విముక్తి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ అధ్యక్షతన సభ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సభకు మండలం నుంచి బిజెపి నాయకులు సంచార జాతుల విముక్తి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వీరాంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, చౌడేపల్లి రంగారెడ్డి అశ్వర్థప్ప తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యానికి ప్రథమ శత్రువు దోమ



## మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శివన్న

**హిందూపురం ఆగస్టు 20 మనంన్యూస్** : కనీసం రెండు మిల్లి గ్రాముల బరువుకూడా లేని ఓ చిన్న ప్రాణి నేడు ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు సవాల్ విసురుతున్నదని దోమ కాటు ద్వారా ప్రపంచ వ్యాప్తంగా దాదాపు మిలియన్ వరకు మరణాలు సంభవిస్తున్నాయ ని ముఖ్యంగా దీని ప్రభావం ఆఫ్రికన్ దేశాలలో ఎక్కువని డబ్ల్యూహెచ్ఓ సహకారం తో 2030 లోపు మలేరియా నిర్మూలనకు ప్రపంచ దేశాలు ప్రణాళికలు అమలు చేస్తున్నాయని, అందువల్ల దోమల నిర్మూలన సమాజ భాద్యతగా భావించాలని స్థానిక లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. మేల్ అసిస్టెంట్ రాఘవేంద్ర నాయుడు మరియు పిడిఎస్ ప్రసాద్ మాటాడుతూ దోమల ఉత్పత్తి చెందే విధానం వాటి జీవిత చరిత్ర, వాటి నిర్మూలనకు అమలవుతున్న కార్యక్రమాలు, సిబ్బంది క్షేత్ర స్థాయిలో నిర్వహించవలసిన భాద్యతలు మరియు పూర్తిగా దోమలు నిర్మూలిస్తే ప్రజలకు ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా మేలుజరుగుతుందని తెలియజేశారు.తరువాత గోవిందరాజులు మాట్లాడుతూ మానవాళికి ఇంత హాని చేస్తున్న దోమల నిర్మూలనకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యపరచాలని,దోమతేరలు కాయిల్స్ లాంటివి బీదలు బిచ్చగాళ్ళుకు ఆర్థికస్తోమతలు లేకున్నందువలన వేపాకు పొగగురించి కూడా తెలుపాలని కోరారు.తరువాత సిబ్బంది అందరూ కలిసి"దోమ పుట్టకూడదు " " దోమకుట్టకూడదు" అని నినాదాలిస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్తఫా, శీను, సురేష్, సాయిప్రసాద్, శేషు, నాగరాజు జగదీశ్ తిమ్మక్క, ఎర్రమ్మ, సౌభాగ్య, జయశీల,విజయకుమారి తోబాటు ఆశా,ఆరోగ్య కార్యక ర్తలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్‌కు ఘన సన్మానం



**అమరాపురం,ఆగస్టు 20,మనంన్యూస్:** అమరాపురం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ ఆగమ ప్రవీణులు స్వర్గీయ నరసింహ భట్టర్ కుమారులు, ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ కు శాలువా కప్పి,పూలహారం వేసి ఫలపండ్లు అందించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రముఖ ఆగమ ప్రవీణులు స్వర్గీయ నరసింహభట్టర్ తో పాటు తనయుడు హరీష్ భట్టర్ ఆర్య వైష్యుల ఆరాధ్య దైవమైన,కులదేవత శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో తమ వంతు బాధ్యతగా నిష్టతో,భక్తి శ్రద్దలతో అమ్మవారి సేవకు అంకితమవుతు,ఆర్యవైశ్యులు నిర్వహించే ప్రతి శుభకార్యక్రమాలను ముందుండి విజయవంతంగా జరిపిస్తూ అమ్మవారి కటాక్షం తమకు ప్రసాదించేలా వ్రతాలు,హెూమాలు,వివిధ పూజ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్న ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ ను వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానిస్తున్న స్వామి వారి దీవెనలు పొందడం తాము చేసుకున్న అదృష్టమని హరి స్వామి సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు శ్రీ సిద్దేశ్వర మెడికల్ స్టోర్స్ తండ్రి కొడుకులు,ముత్యాలు రఘు,భరత్ రాజ్ హార్డ్ వేర్ యజమాని అశోక్,శివరం క్రిష్ణమూర్తి కుమారులు శ్రీనివాస్ గుప్తా,శ్రీ రాజరాజేశ్వరి గోల్డ్ షాపు యజమాని వాదిరాజ్,కొపురం విజయ్,బి ఎస్ కె రాము,శ్రీధర్,కెంకెర అజయ్ తదితరులు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

# మండల వైకాపా కన్వీనర్ రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ - మోసం గ్యారెంటీ



**నల్లచెరువు ఆగస్ట్ 20 మనంన్యూస్ :** చంద్రబాబు నాయుడు హామీలు కేవలం కాగితాలకే పరిమితమని మండల వైకాపా కన్వీనర్ మండెం రవి కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నల్లచెరువు మండల పరిధిలోని మద్ది మడుగు,తవలం మర్రి పంచాయితీల్లో వైయస్సార్ సిపి రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు బాబు షూరిటీ -మోసం గ్యారంటీ కదిరి నియోజకవర్గం సమన్వయ కర్త బియస్ మక్బుల్ అహమ్మద్ ఆదేశానుసారం క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కన్వీనర్, సర్పంచ్ ఎం.అంజనమ్మ, మాజీ సర్పంచ్ రమణా రెడ్డి,ఎం. కృష్ణా రెడ్డి ఆయా పంచాయతీ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ఇంటింటికి తిరిగి చంద్రబాబు నాయుడు నయవంచన గురించి వివరించారు. చంద్రబాబు హామీలు కేవలం కాగితాలకు మాత్రమే పరిమితం తెలిపారు. గత జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రస్తుత కూటమి పాలనకు ప్రజలు తేడా గుర్తించాలని చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ కన్వీనర్ సద్ద పల్లి రఫీ,మాజీ సర్పంచులు నరసింహారెడ్డి,ఎంపిటిసి రమణారెడ్డి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, టెంపుల్ మాజీ చైర్మన్ ఆనంద్ రెడ్డి, గోవిందరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, కె.పూలకుంట ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,సర్పంచ్ యూసుఫ్, మాజీ సర్పంచ్ అక్బర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు ఆదిమూర్తి,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి,నల్లచెరువు గ్రామ కన్వీనర్ జేసీబి సూరి,ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ కన్వీనర్ ఖాదర్ వలి,ఎస్టీ సెల్ కదిరి నియోజకవర్గ కన్వీనర్ హైటెక్ రమణ,మండల జనరల్ సెక్రటరీ లు సలీం,లక్ష్మీపతి,కృష్ణ నాయక్, సెక్రటరీ కృష్ణమూర్తి,బీసీ నాయకుడు చిన్నపల్లి హరిఏం.రఘూనాథ్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు,బి.బీరప్ప, రామకృష్ణ, రామస్వామి,రెడ్డెప్ప రెడ్డి, రామిరెడ్డి, జయచంద్ర రెడ్డి, శంబు ప్రసాద్,గంగప్ప, నరసింహులు,శివా రెడ్డి,ఆంజనేయులు,గోపాల్,రామకృష్ణ,జయచంద్ర రెడ్డి, సూర్యనారా యణ రెడ్డి, సిద్దారెడ్డి,గోపాల్ రెడ్డి, ఉత్తమ్ రెడ్డి, తిరుపాల్,రామ చంద్రా రెడ్డి, వెంకట రమణా రెడ్డి,దొడ్డెప్ప, వెంకట రెడ్డి,శంకర్ రెడ్డి, ఆంజనేయులు,కృష్ణయ్య,ఉత్తప్ప, భాస్కర్ రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ తొలగించడం సమంజసం కాదు

■ 2004లో అంగవికల ధ్రువీకరణ పత్రం ఉన్న కూడా ■ తొలగించిన పెన్షన్ లను యథావిధిగా కొనసాగించాలి ■ ఎంపీపీ ఈరన్న డిమాండ్

**అమరాపురం,ఆగస్టు 20,మనంన్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనలో వికలాంగుల పెన్షన్ లను తొలగించడం సమంజసం కాదని అమరాపురం ఎంపీపీ ఆర్.ఈరన్న తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.బుధవారం తన కార్యాలయంలో విలేకరుల తో అయన మాట్లాడుతూ 2004 లో కాంగ్రెస్ హయాంలో దివంగత మహా నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు వికలాంగులు సదరు వైద్య నిపుణుల ధ్రువీకరణ పత్రాలతో అప్పటి నుంచి ఇప్పటివరకు లబ్ధిదారులు వికలాంగుల పెన్షన్ డబ్బులను తీసుకుంటూ తమ జీవనం సాగిస్తున్న విషయం తెల్సిందే నన్నారు.అదేవిదంగా 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి,2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్సీపీ ప్రభుత్వాలు వికలాంగుల పెన్షన్ లబ్దిదారులకుడబ్బులుపంపిణి చేస్తూ వచ్చారన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు వికలాంగులకు మూడు రకాలుగా పెన్షన్ రూ 6,10,15వేలు చొప్పున లబ్దిదారులకు డబ్బులు పంపిణి చేస్తున్న విషయంతెల్సిందేనన్నారు.ఇదిలా ఉండగా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మండలంలోని 182 మంది వికలాంగుల పెన్షన్ దారుణంగా తొలగించడం న్యాయం కాదని అయన తీవ్రంగా ఖండించారు. వికలాంగులకు ప్రభుత్వం కొండంత భరోసా కల్పించకుండా వారి పెన్షన్ తొలగిస్తూ వారికడుపుకొట్టడం న్యాయ మేనా అంటూ ఎంపీపీ ఘాటుగా ప్రశ్నించారు.ఏది ఏమైనను తొలగించిన వికలాంగులపెన్షన్‌లను యథావిధిగా కొనసాగించి వికలాంగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని ఎంపీపీ ఈరన్న కోరారు.



# మడకశిర పట్టణంలో మద్యం షాపు ఏర్పాటుకు నోటిఫికేషన్

## - ప్రొహిబిషన్ ఎక్స్ సైజ్ శాఖ సీఐ మురళి కిషోర్



**మడకశిర,ఆగస్టు 20,మనంన్యూస్:** మడకశిర నగర పంచాయతీ కేంద్రంలో అదనంగా మద్యం షాపు ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు మడకశిర ప్రొహిబిషన్,ఎక్స్ సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కిషోర్ తెలిపారు. బుధవారంతనకార్యాలయంలో విలేకరుల తో అయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటు చేయనున్న మద్యం షాపు 01-09-2025 నుంచి 31-08-2028 వరకు కాలపరిమితి ఉంటుందన్నారు.రూ 35 లక్షలు పీజు నిర్ణయించడం జరిగిందన్నారు.దీన్ని 6విడతలుగా ప్రభుత్వానికి కట్టాల్సి ఉంటుందన్నారు.ఒక్క దరఖాస్తుకు రూ 5లక్షలు రీఫండ్ రుసుంతో పాటు,ప్రసెసింగ్ ఫీజు రూ 10వేలు చెల్లించాలన్నారు.కనీసం 4దరఖాస్తులు రావాలన్నారు.ఈ నెల 26న దరఖాస్తు చివరి తేది నన్నారు.ఇదే నెల 28న మద్యం షాపు ఏర్పాటుకు డ్రా తీయడం జరుగుతుందన్నారు.కావున ఆసక్తి గలవారు ఆన్ లైన్లో,ఆఫ్ లైన్లో దరఖాస్తుచేసుకోవచన్నారు.శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పి అండ్ఇ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.మరిన్ని వివరాలకు స్థానిక పిఅండ్ఇస్టేషన్‌లో సీఐను సంప్రదించాల్సిందిసీఐమురళి కిషోర్ తెలిపారు.

# ఓరియంటల్ పాఠశాలకు శుద్ధ జల త్రాగునీటి యంత్రము వితరణ



**హిందూపురం ఆగస్టు 20 (మనంన్యూస్):** హిందూపురం పట్టణంలోని పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు మునిసిపల్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలకు హిందూపురం పట్టణంలోని ఐడిబిఐ బ్యాంకు వారు సి యస్ ఆర్ నిధులలో భాగంగా 350 మంది విద్యార్థులకు పరిశుద్ధమైనటువంటి రక్షిత మంచినీటినందించే 300 లీటర్ల సామర్థ్యం గల ఆర్ ఓ ప్లాంటును, ఫర్నిచర్ నుబుదవారంపాఠశాలకుఅందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెన్నోబులం, ఐడిబిఐ బ్యాంక్ అనంతపురం జిల్లా ఇన్చార్జ్ రాజేష్ కుమార్ , హిందూపురం బ్రాంచ్ ఇంచార్జ్ , బి మహేష్ , ఫీల్డ్ ఆఫీసర్‌నాగరాజు,సీనియర్‌ఉపాధ్యాయులుసిద్ధగిరిశ్రీనివాస్, రామాంజనేయులు,నాగప్ప, బాలకృష్ణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులుపాఠశాలసిబ్బందిబ్యాంకుఅధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముత్యాలమ్మ దేవి ఆలయ భూమి పూజ కార్యక్రమం

**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 20 మనంన్యూస్:** మండలంలోని న్యామద్దల గ్రామంలో నాయి బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శ్రీ ముత్యాలమ్మ దేవి అమ్మవారి దేవాలయముశిథిలముకావటంతో నూతనంగా బుధవారం నూతన దేవాలయ భూమిపూజకార్యక్రమంవేదపండితుల మంత్రోచ్చారణ నడుమ నిర్వహించారు. పలువురునాయిబ్రాహ్మణులుమాట్లాడుతూముత్యాలమ్మ అమ్మవారిని న్యామద్దల నాయి బ్రాహ్మణులు తాతల నాటి నుండి అమ్మవారును ఇంటి దేవతగా పూజిం చడం జరుగుతుంది. నాయి బ్రాహ్మణుల చందాలతో పాటు ధన, ధాన్య,వస్తురూపానదాతలుఇచ్చిఆలయఅభివృద్ధికిసహకరించాలని కోరారు .అమ్మవారి దేవాలయం నిర్మాణమునకు గ్రామ పెద్దలు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యామద్దల గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి



**అనంతపురం, ఆగస్టు 20, మనంన్యూస్ :** అనంతపురం డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం భారతరత్న, మాజీ దేశ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడుకి అనంతపురం ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వై.ఓబులేసు ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వై.ఓబులేసు మాట్లాడుతూ.. నవ భారత నిర్మాత, నవ యువతకు స్ఫూర్తి ప్రదాత మన రాజీవ్ గాంధీ అని, ఆయన సమాచార విప్లవానికి పితామహుడు. టెలి కమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలోకి ముందుకు తీసుకెళ్లిన దార్శనికుడు. ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి, ఆ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి, సాంకేతిక విద్యను అందుబాటులో తీసుకొచ్చిన ఘనత మన రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజీ బషీర్ అహ్మద్, కృష్ణ, కేకేసీ రాష్ట్ర కార్యదర్శి ఎంఎండీ ఇమామ్, పోలక్క, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మధ్యానికి బానిసై గుర్రంబైలు రైతు ఆత్మహత్య



**తనకల్లు,ఆగస్టు 20 (మనంన్యూస్):** బుధవారం సాయంత్రం సుమారు 4.30 గంటల సమయంలో, గూర్రంబైలు గ్రామానికి చెందిన జి. నాగరాజు (వయసు 39 సంవత్సరాలు), తండ్రి లేట్ జి. వెంకటప్ప, కులం – ఎస్సీ మాల, వృత్తి – వ్యవసాయం ఇంటి వెనుక ఉన్న టమోటా తోటలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఎస్సై వివరాలు మేరకు:– మృతుడు అర్ధ ఎకరా పొలంలో టమోటా పంట సాగు చేస్తూ, మద్యానికి బానిసయ్యాడు. ఇంట్లో ఎవరు లేని సమయంలో టమోటా తోటలోని టేకు చెట్టుకు డ్రిప్పు పైప్‌తో ఉరివేసుకొని చనిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.ఇంకా ఫిర్యాదు ఇవ్వలేదు అని ఎస్సై గోపి తెలిపారు.

## పెళ్లి వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి జీబీ బ్రదర్స్‌లు



**మడకశిర,ఆగస్టు 20,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన గుడిబండ మండలం,దేవరహట్టి గ్రామానికి చెందిన వైసీపీ నాయకురాలు భాగ్యమ్మ కుమారుడు తిమ్మరాజు వెడ్స్ రమ్య వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,వైసీపీ ఇంచార్జి ఈరలక్కప్ప, జీబీ బ్రదర్స్ గుడిబండ మాజీ జడ్పీటీసీ జీబీ శివకుమార్,సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్ లు హాజరై పాలు పోసి,అక్షంతలు వేసి నూతన వధు వరులను ఆశీర్వదించారు.ఇరు కుటుంబ సభ్యులకు వారు శుభాకాంక్షలు తెలియ జేశారు.తమ ఆహ్వానం మన్నించి శుభ వివాహంనకు హాజరైన వారికి శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోమందలపల్లి సర్పంచ్ అశ్వత్, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ఈరన్న,తిమ్మన్న,రంగధామప్ప,చంద్రశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వికలాంగుల పెన్షన్ రీ వెరిఫికేషన్‌లో భాగంగా అర్హులైన వికలాంగులకు పెన్షన్ రద్దు



**హిందూపురం ఆగస్టు 20 (మనంన్యూస్) :** కొందరు పుట్టుకతోనే వికలాంగత్వం మరికొందరు ప్రమాదవశాత్తు, పక్షపాతంతోకాలం వెలుబుచ్చుతూ జీవనం సాగిస్తున్న బాధితుల కోసం కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం అలాంటి వారికి పెన్షన్లు మంజూరు చేస్తూ వారికి అండగా నిలిచింది,ఆ పెన్షన్లు నగదు తోనే జీవనం సాగిస్తూ ఎంతో సంతృప్తికరంగా ఉండేవారు,అయితే కూటమి ప్రభుత్వం అర్హులైన కొంతమంది వికలాంగుల కు పెన్షన్లు రద్దు చేయడంతోవారి బాధ యమునా తీరుగా మారిన సంఘటన హిందూపురం ప్రాంతంలో చోటుచేసుకుంది,

### బాధితులు ఎంపిడిఓకి వినతి పత్రం

హిందూపూర్ నియోజకవర్గంలో వికలాంగుల పెన్షన్ రీ వెరిఫికేషన్ లోభాగంగా అర్హులైన వికలాంగుల ను కూడా పెన్షన్ రద్దు చేసినట్లు నోటీసులు జారీ చేశారు, ఇందులో భాగంగా హిందూపూర్ రూరల్ మొత్తం7606 పెన్షన్లు ఉండగా అందులో 767 వికలాంగ పెన్షన్లు ఉన్నాయి వీటిలో 142 వికలాంగ పెన్షన్లు రద్దు చేశారు, అర్హులైన వికలాంగులకు కూడా పెన్షన్లు రద్దు చేశారని బాధితులు హిందూపురం మండల పరిషత్ కార్యాలయం వరకు వచ్చి అధికారులతో తమ గోడను విల పించారు,మలుగూరు గ్రామానికి చెందిన గంగమ్మ పక్షపాతంతో బాధపడుతుండేది ఆమె పూర్తిగా మంచానికి పరిమితమైంది ఆమెకు గత కొన్ని సంవత్సరాలుగా15 వేల రూపాయలు పెన్షన్ వచ్చేది., ఆమెకు కూడా పెన్షన్ రద్దు చేయడంతో ఆమె ఆందోళన వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులు ఆమెను ఆటోవాహనంలో



తీసుకొని వచ్చి ఎంపీడీవో కార్యాలయంలో కింద పడుకోబెట్టిఎంపీడీవోసరస్వతిముందు చూపించారు, ఇలా అర్హులైన పెన్షన్లు రద్దు చేయడం మరికొందరివి పెన్షన్లు తగ్గించడంతో ఆందోళనకు గురయ్యారు, అర్హులైన తమకు ఏ రకంగా పెన్షన్ రద్దుచేస్తారని ఆ వేదన వ్యక్తం చేస్తూ తిరిగి పెన్షన్లు పునరుద్ధించాలని వినతి పత్రాలు సమర్పించారు.

# సెప్టెంబర్ 2న అనంతకు జూనియర్ ఎన్టీఆర్

### రచ్చకెక్కిన జూ ఎన్టీఆర్ ఇష్యూ – అప్పుడే టెన్షన్.. టెన్షన్

**అనంతపురం ఆగస్టు 20**
**మనం న్యూస్ ప్రతినిధి :** ప్రముఖ సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ సెప్టెంబర్ 2న అనంతపురం విచ్చేస్తున్నట్లు అభిమాన సంఘం నాయకులు ప్రకటించారు.దీనితో వివాదం చెలరేగింది. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వాయిస్ అంటూ విడుదలైన ఆడియోపై అభిమానులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.అనంతపురం జిల్లాలో ఊహించని సంఘటనలు చోటు చేసు కుంటున్నాయి.గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో అనంత పురం గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

ఈ వివాదానికి ప్రధాన కారణం, జూనియర్ ఎన్టీఆర్ సెప్టెంబర్ 2న అనంతపురం వస్తున్నారని అభిమాన సంఘం నాయకులు ప్రకటించడం.ఆ రోజు నందమూరి హరికృష్ణ జయంతి కావడంతో, అనంతపురంలో ఆయన జన్మదిన వేడుకలు జరపాలని నిర్ణయించారు.అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వాయిస్ అంటూ, జూనియర్ ఎన్టీఆర్‌ను దూషిస్తూ విడుదలైన ఒక ఆడియో ఇప్పుడు ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఓ సమావేశంలో ఈ ఆడియోపై తీవ్ర చర్చ జరిగినట్లు సమాచారం.రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి



వరకు ఉన్న ఎన్టీఆర్ అభిమాన సంఘం అధ్యక్షులు ఎవరూ ఈ ఆడియోపై స్పందించక పోవడం పట్ల సమావేశంలో అసంతృప్తి వ్యక్తమైంది.

# కేతిరెడ్డి పెద్దారెడ్డికి హై కోర్టు డివిజన్ బెంచ్ షాక్

**అనంతపురం ఆగస్టు 20**
**మనం న్యూస్ ప్రతినిధి :** తాడిపత్రికి వెళ్లేందుకు విఫల యత్నం చేస్తున్న వైసిపి నేత,తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి హై కోర్టు డివిజన్ బెంచ్ షాక్ ఇచ్చి ంది.పెద్దారెడ్డినితగినభద్రతతో తీసుకెళ్ళాలం టూ ఇటీవలహై కోర్టు సింగల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను బుధవారం హై కోర్టు డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్త ర్వులు ఇచ్చింది. పెద్దారెడ్డికి నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణమూడువారాలకువాయిదా వేసింది. పెద్దారెడ్డి ఇటీవల తిమ్మంపల్లి నుండి తాడిపత్రికి వెళ్తుండగా మార్గమధ్యంలోని నారాయణరెడ్డిపల్లి



వద్ద పోలీసులు అడ్డుకోవడం జరిగింది. ఆరోజు తాడిపత్రి లో మహా శివుడి విగ్రహావిష్కరణ జరగడం అక్కడికి పెద్దారెడ్డి ప్రత్యర్థి తెలుగుదేశం నేత, మునిసిపల్ ఛైర్మెన్ జే. సి. ప్రభాకర్ రెడ్డి పెద్దయత్తున అనుచరులు, తెలుగుదేశం శ్రేణులతో వెళ్లడంతో పోలీసు అధికారులు వైసిపి నేత కేతిరెడ్డి పెద్దారెడ్డిని అనుమతించలేదు. కాగా మరుసటి రోజు కూడా పోలీసులు ఆయనను అడ్డుకోవడం జరిగింది. ఇదిలా ఉండగా కేతిరెడ్డి పెద్దారెడ్డికి హైకోర్టు సింగల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను జిల్లా ఎస్.పి. జగదీష్ డివిజన్ బెంచ్‌లో అప్పీలు చేయడంతో పరిశీలించిన హైకోర్టు డివిజన్ బెంచ్ సింగిల్ జడ్జి ఉత్తర్వులను కొట్టివేసింది. కేతిరెడ్డి పెద్దారెడ్డినితాడిపత్రికిఅనుమతిస్తే శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని హై కోర్టు డివిజన్ బెంచ్ తమ ఉత్తర్వులో పేర్కొనడం జరిగింది. దీనితో కేతిరెడ్డి పెద్దారెడ్డి నిరాశకు గురయ్యారు.

## గుత్తి మార్కెట్ యార్డ్ ప్రమాణ స్వీకారం కు భారీగా తరలివచ్చిన తెలుగు తమ్ముళ్లు



**పామిడి ఆగస్ట్ 20 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో ఘనంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్ ,మరియు వైస్ చైర్మన్ కొట్టం మాలిక్ ప్రమాణ స్వీకారోత్సవంతో గుత్తి డైరెక్టర్ల ప్రమాణ స్వీకారం గుత్తి మార్కెట్ యార్డ్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధులుగా గుంతకల్లు శాసన సభ్యులు శ్రీ. గుమ్మనూరు జయరాం , జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ ఎమ్మెల్యే సోదరులు. గుమ్మనూరు నారాయణ స్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు మరియు ఎమ్మెల్యే తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ శ్రీ. గుమ్మనూరు ఈశ్వర్ హాజరవడం జరిగింది. ఈసందర్భంగా మొదటగా గుంతకల్లు రోడ్డు నుండి ట్రాక్టర్ లో గుమ్మనూరు జయరాంని ఘన ంగా స్వాగతం పలకడం జరిగింది, గాంధీ సర్కిల్ లో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి భారీ గజ మాలతో ఆపిల్ గజ మాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది, అక్కడి నుండి వేలాది మంది కూటమి నాయకులు మరియు కార్యకర్తల మధ్యన గుత్తి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీతో వెళ్లి మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ గా శ్రీ. జక్కల చెరువు ప్రతాప్ ,అలాగే వైస్ చైర్మన్ గా కొట్టం మాలిక్ బాషాను మరియు డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంమాట్లాడు తూ పార్టీ కోసం కష్టపడిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అందులో భాగంగానే యువకుడు అయిన జక్కల చెరువు ప్రతాప్‌కి అవకాశం కల్పించామని తెలిపారు రాబోయే స్థానిక సంస్థల్లో కూడా కచ్చితంగా పార్టీ కోసం కష్టపడిన వారికి అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు మరియు కార్యకర్తలు, వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...



# ధర్మవరంలో అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ప్రారంభం



**ధర్మవరం, ఆగస్టు 20 మనంన్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ల జన్మదినం సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానంలో నిర్వహిస్తున్న అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, ధర్మవరం డి.ఎస్.పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించిన అనంతరం, డీఎస్పీ హేమంత్ కుమార్ టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు. మొదటి మ్యాచ్‌లో పోతుకుంట బ్లూ కాప్స్, టీమ్ ఛత్రపతి జట్లు తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోరులో పోతుకుంట బ్లూ కాప్స్ జట్టు 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన తలారి మోహన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. తరువాత బీజేపీ సీనియర్ నాయకులు శ్యామ్ రావు టాస్ వేసి రెండవ మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ మ్యాచ్‌లో సేవ్ ఫార్మర్స్ జట్టు ఘనంగా రాణించి గని - లెవెన్ జట్టుపై 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శనతో ఇర్ఫాన్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, మంత్రి సత్యకుమార్ యాదవ్ ల జన్మదినాల సందర్భంగా ఈ టోర్నమెంట్‌ను ప్రారంభించడం ఎంతో గర్వకారణమన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం, టీమ్ స్పిరిట్‌ను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ప్రధాన లక్ష్యమన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం యువతకు భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలను కల్పించేందుకు బీజేపీ కట్టుబడి ఉందన్నారు. టోర్నమెంట్ సీజన్-2లో మరిన్ని ఉత్కంఠ భరితమైన పోటీలు జరగనున్నాయని నిర్వాహకులు తెలిపారు. యువ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడంలో ఈ టోర్నమెంట్ కీలక పాత్ర పోషిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు,డి.ఎస్.పి హేమంత్ కుమార్, మునిసిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి ఓబులేసు, రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, ధర్మవరం ఆర్డిటి ఏ.టి.ఎల్. శ్రీనివాసులు, కోచ్ లు రాజశేఖర్, పృద్వి, అనిల్, బిజెపి నాయకులు అంబటి సతీష్, శ్యామ్ రావు, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, గంగాధర్, చిన్న లింగమయ్య, అంజి, కృష్ణాపురం జమీర్, సోమ్లా నాయక్, భాను,రాధమ్మ, మహాలక్ష్మి, శారద, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

- యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకే అటల్ బిహారి వాజ్‌పాయి స్మారక టోర్నమెంట్
- ప్రధాని మోదీ,రాష్ట్ర మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకల్లో భాగంగా క్రికెట్ సీజన్-2 టోర్నమెంట్
- నియోజకవర్గం ఇంచార్జి హరీష్ బాబు



# డిగ్రీ కళాశాల్లో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం




**హిందూపురం ఆగస్ట్ 20 (మనంన్యూస్):** ప్రభుత్వ, ఎయిడెడ్ మరియు ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి బిఏ, బి ఎస్ సి, బీకాం కోర్సులలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు హిందూపురం ఎన్.ఎస్.పి.ఆర్. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20 నుంచి 26 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు రిజిస్టర్ చేసుకోవచ్చని, వెబ్ ఆప్షన్లు ఆగస్టు 24 నుంచి 28 వ తేదీ వరకు ఇచ్చుకోవచ్చునని ఆమె పేర్కొన్నారు. సీట్ల కేటాయింపు ఆగస్టు 31 న తెలియజేయబడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరాల కోసం కళాశాల పని దినాలలో ఉదయం 10:00 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించవచ్చని ప్రిన్సిపల్ తెలిపారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం కోవాలని ఆమె కోరారు.

# ఘనంగా మాజీ జడ్పిటిసి పొట్ట పురుషోత్తం రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**అమడగూరు ఆగస్టు 20 మనం న్యూస్ :** మండలం ఏ కొత్తపల్లి (బొబ్బిలి కోట) గ్రామానికి చెందిన మండల మాజీ జెడ్పిటిసి, మండలంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి దేవాలయం ఆలయ ధర్మకర్త పొట్ట.పురుషోత్తం రెడ్డి గారి 60వ పుట్టినరోజు వేడుకలు వైఎస్ఆర్సిపి మండల వాలంటీర్ల విభాగం అధ్యక్షుడు,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ న్యూస్ విలేకరు పేట.సురేష్ అధ్యక్షతన ఘనంగా జరిపారు.ముందుగా పొట్ట.పురుషోత్తం రెడ్డికి శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పురుషోత్తం రెడ్డి గారు గత 30 యేళ్లుగా ప్రజా నాయకుడిగా,ప్రజాప్రతినిధిగా అనేకమంది పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడం,ఇల్లు మంజూరు చేయించడం, ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేసివ్వడం, ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు శుభకార్యాలకు తన వంతు ఆర్థిక సహాయం చేయడం, మరి అదే విధంగా ప్రస్తుతం శ్రీ చౌడేశ్వరి ధర్మకర్తగా ఉంటూ దేవాలయంకు చిరస్మరణీయంగానిలిచిపోయేతేరునితయారు చేపిస్తున్నారని,ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నరని,పురుషోత్తం రెడ్డి గారు,ఆయన కుటుంబసభ్యులునిండునూరేళ్ళుసుఖసంతోషాలతోఉండాలని సురేష్ తెలిపారు. కార్యక్రమంలోఅమడగూరుఉపసర్పంచ్‌నవీన్,ఎమ్మార్పీఎస్‌నాయకులు తుమ్మల. ఆదినారా యణ, గంగాద్రి,మమిడిమేకల పల్లి నరసింహులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జడ్పీటీసీ పొట్ట పురుషోత్తం రెడ్డి జన్మదిన వేడుకలు

## విద్యార్థుల సమక్షంలో కేక్ కటింగ్ చేసిన పురుషోత్తం రెడ్డి

**అమడగూరు ఆగస్టు 20 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి.ఆలయంలోమాజీ జెడ్పిటిసి, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తం రెడ్డి 60వ పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవి విద్యాల యంలో బుధవారం చిన్నారుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్బంగా పురుషోత్తం రెడ్డికిపాఠశాలవిద్యార్థులు,చిన్నారులు,ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. పురుషోత్తం రెడ్డి పుట్టినరోజుసందర్భంగా ఆయన అభిమానులు వృద్ధులకు పండ్లు బ్రెడ్లు,స్వీట్లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలోఆయనసతీమణిమాజీజెడ్పిటిసి ఉమాదేవి,కుమార్తె పూజారెడ్డి, విద్యార్థులు ఆయన అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# 45వ సారి రక్తదానం



**అనంతపురం, ఆగస్టు 20 మనంన్యూస్ :** పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలలో భాగంగా బుధవారం ఇండియన్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో చిరంజీవి అభిమాని శేషాద్రి 45వ సారి రక్తదానం చేశారు. అనంతరం శేషాద్రికి జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులు భవానిరవికుమార్‌చేతులమీదుగాప్రశంసాపత్రాన్నిఅందజేశారు. కార్యక్రమంలోపత్తి చంద్రశేఖర్, చలపతి, చంద్రమౌళి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పీజీ ఫలితాల్లో సత్తా చాటిన డాక్టర్ శ్రీకృష్ణదేవ రాయల్



**అనంతపురం, ఆగస్టు 20 మనంన్యూస్ :** జాతీయ స్థాయిలో జరిగిన నీట్ పీజీ-2025 పరీక్షల్లో స్థానిక లక్ష్మీనగర్‌లో నివాసముంటున్న దివంగత గాజుల వెంకటరమణ, కాసా శోభారాణి కుమారుడు డాక్టర్ శ్రీకృష్ణదేవ రాయల్ ప్రతిభ కనపరిచారు. ఈనెల 3న నీట్ పీజీ 2025 పరీక్ష ఒకే షిఫ్ట్‌లో జరిగింది. దీని ద్వారా ఎండి, ఎంఎస్, పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. తాజాగా ఫలితాలను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌ఇన్‌మెడికల్‌సైన్స్ అధికారికంగా ప్రకటించింది. అనంతపురం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో శ్రీకృష్ణదేవ రాయల్ ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. నీట్ పీజీ - 2025 పరీక్షల్లో 621/800 మార్కులతో జాతీయ స్థాయిలో 1330 ర్యాంక్‌ను దక్కించు కున్నాడు. ప్రతిభ చాటిన డాక్టర్ కృష్ణదేవరాయల్‌ను బంధుమిత్రులు అభినందించారు.

# అర్హతవున్నా వికలాంగుల పెన్షన్ తొలగించడంపై ఆవేదన

## పూర్తిగా అంగవైకల్యం ధ్రువీకరణ పత్రం ఉన్న కూడా తొలగింపు నోటీసు - కన్నీటి పర్యంతమైన అనర్హత నోటీస్ అందుకున్న వికలాంగ పెన్షన్ లబ్ధిదారులు

**అగళి,ఆగస్టు 20,మనంన్యూస్ :** ప్రభుత్వం అర్హులైన వికలాంగుల పెన్షన్‌లను తొలగించడంపై పెన్షన్ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ 2004 నుంచి వికలాంగులు సదరు వైద్య నిపుణుల ధ్రువీకరణ పత్రాలతో ఇప్పటివరకు లబ్ధిదారులు వికలాంగుల పెన్షన్ డబ్బులను తీసుకుంటూ తమ జీవనం సాగిస్తున్నామన్నారు. గతంలో 2014లో 2019లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు వికలాంగుల పెన్షన్ లబ్ధిదారులకు డబ్బులు పంపిణి చేస్తూ వచ్చారన్నారు. 2024లో ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెన్సన్ మొత్తాన్ని పెంచి ఇప్పటివరకు వికలాంగులకు మూడు రకాలుగా పెన్షన్ రూ 6,10,15 వేలు చొప్పున లబ్ధిదారులు డబ్బులు పంపిణి చేస్తుండడంతో మంచి ప్రభుత్వం అని మెచ్చుకుంటూ సంతోషపడ్డామని అన్నారు. ఇదిలా ఉండగా అనర్హులైన వాళ్లతో పాటు నిరుపేదలుగా వుండి అర్హులైన వారి వికలాంగుల పెన్షన్ తొలగించడం బాధగా ఉందని కన్నీటి పర్యంతమయ్యారు.ఏది ఏమైనను తొలగించిన వికలాంగుల పెన్షన్ లను యథావిధంగా కొనసాగించి వికలాంగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారు కోరారు.అనంతరం అనర్హత నోటీసులు పొందిన దివ్యాంగులు ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాలను సమర్పించారు.ఈసందర్భంగాఎంపీడీవో మాట్లాడుతూఎవరుఎలాంటిఆందోళన చెందవద్దని అన్నారు, వినతి పత్రాలను ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పింఛన్ పోర్టల్‌లో నమోదు చేస్తామన్నారు.

